

# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891- 2844000

జనవరి29-ఫిబ్రవరి4 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 52 | పేజీలు : 8


## క్వాలిటీ రీసెర్చ్, ఆవిష్కరణలే..

# వర్సిటీల లక్ష్యం కావాలి

**దక్షిణ భారత వర్సిటీల వీసీలకు గవర్నర్ దిశానిర్దేశం**

**ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలను సాధించాలని సూచన**

**మీ ప్రోత్సాహం కోసం దేశం ఎదురుచూస్తోందంటూ భావోద్వేగ ప్రసంగం**

**ఏయూ వేదికగా ఏఐయూ దక్షిణ భారత వీసీల సమావేశం**

**ట్రాన్స్‌ఫర్మేటీవ్ రీసెర్చ్ అంశంపై సాగిన ఫలవంతమైన చర్చలు**

ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదికగా నిర్వహించిన ఏఐయూ దక్షిణ భారత వీసీల సమావేశంలో గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ భావోద్వేగ ప్రసంగం విద్య, పరిశోధనా రంగాలలో భవిష్యత్ లక్ష్యాలను చాటి చెప్పింది. ఆత్మ నిర్భర భారత్ సంకల్పంతో యూనివర్సిటీలు నిర్వర్తించాల్సిన గురుతర బాధ్యతను గుర్తు చేసింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ సమావేశాలు అద్భుతమైన ఆతిథ్యానికి ఫలవంతమైన విద్యావేత్తలకు చర్చలకు వేదికగా నిలిచాయి. తద్వారా ఏఐయూ, యూప్సీ, వర్సిటీ అనుబంధ కళాశాలల ప్రతినిధుల మన్ననలను అందుకున్నాయి.











వివరాలు లోపలి పేజీల్లో



## ఏయూ విద్యార్థినికి

# రికార్డు ప్యాకేజీ

**84.5 లక్షల ప్యాకేజీతో కొలువు సాధించిన రేపాక ఈశ్వరి ప్రియ**

**తన విజయంలో ఏయూ సహకారం మరువలేనిదని వెల్లడి**

**అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, ఉన్నతాధికారులు**

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని కొత్త రికార్డు నెలకొల్పింది. బీటెక్ (సీఎస్ఈ డిపార్ట్మెంట్) నాలుగో సంవత్సరం చదువుతున్న రేపాక ఈశ్వరిప్రియ ప్రాంగణ ఎంపికల్లో రూ. 84.5 లక్షల ప్యాకేజీ సాధించింది. అమెరికాకు చెందిన అట్లాషియాన్ సాఫ్ట్వేర్ సంస్థ ద్వారా ఆఫర్ లెటర్ అందుకుని ఆంధ్ర విశ్వవిద్యాలయం చరిత్రలో అత్యధిక యాన్యువల్ ప్యాకేజీ సాధించిన విద్యార్థినిగా నిలిచింది. ఇప్పటి వరకు ఎం.బి.ఎ. విద్యార్థిని శ్రీలయ ఒక ప్రముఖ సెల్ కంపెనీలో ఫైనాన్షియల్ అడ్వైజర్ గా ఎంపికై రూ. 23లక్షల వేతనం సాధించిన రికార్డు ఏయూ పేరు మీద ఉంది. దీంతో పాటు అనేక మంది ఏయూ విద్యార్థులు ఆర్ట్స్, సైన్స్, ఇంజనీరింగ్ కళాశాల నుంచి రూ. 15 నుంచి రూ. 25 లక్షలు ప్యాకేజీలను సాధించిన జాబితాలో ఉన్నారు. అయితే ఆయా రికార్డులను అధిగమించిన ఈశ్వరి ప్రియ ఈ ఏడాది ప్రాంగణం ఎంపికల్లో రూ. 84.5 ప్యాకేజీ సాధించి యూనివర్సిటీ ఆల్ టైం రికార్డింగ్ సాధించింది.

### ఏయూ సహకారం మరువలేనిది...

ఈశ్వరిప్రియ తండ్రి రేపాక శ్రీనివాసరావు దాబాగార్డెన్స్లో ఎలక్ట్రానిక్ స్పేర్ పార్టులకు చెందిన వ్యాపారం చేస్తుంటారు. తల్లి రాధ గృహిణి కాగా అన్నయ్య ఇప్పటికే సాఫ్ట్వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. ఐతే తొలినుంచి మధ్యతరగతి కుటుంబం నేపథ్యంతో చదువుకున్నాను. పలు సాఫ్ట్‌వేర్ కంపెనీలలో ఇంటర్న్ షిప్ చేయడం నాకు హెల్ప్ అయింది. ఆంధ్ర విశ్వ విద్యాలయం సీఎస్‌సీ విభాగం ఆచార్యులు,

తరువాయి 3లో

## వెయిట్ లిఫ్టింగ్‌లో

# పల్లవికి బంగారు పతకం




ఏయూ న్యూస్, జనవరి– ఫిబ్రవరి : అఖిలభారత అంతర్ వర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఏయూ క్రీడాకారిణి పల్లవి గోల్డ్ మెడల్ లభించింది. ఇటీవల కేరళలో జరిగిన పోటీల్లో ఈ క్రాడాకారిణికి స్వర్ణం లభించింది. ఈ సందర్భంగా ఏయూ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పల్లవిని అభినందించారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 64 కిలోల విభాగంలో ఆమె స్వర్ణం గెలుపొందడం వర్సిటీకీ గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని పతకాలు గెలుపొంది, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ నుంచి 70 వరకూ వివిధ క్రీడాంశాలలో ఆల్ ఇండియా యూనివర్సిటీ, సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు పంపించడం జరిగిందని, ఈ పోటీల్లో ఫుడ్‌బాల్, హాకీ, బాస్కెట్ బాల్, ఖో ఖో తదితర క్రీడల్లో 4 నుంచి 5 యూనివర్సిటీలపై ప్రతిభ సాధించాంన్నారు. ఏయూ వ్యాయామ విద్య విభాగం హెడ్ డాక్టర్ కె. పల్లవి, కోచ్ డాక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ రీసెర్చ్, ఆవిష్కరణలే వర్సిటీల లక్ష్యం కావాలి

విశ్వవిద్యాలయాలకు క్వాలిటీ రీసెర్చ్, ఆవిష్కరణలే ప్రధాన లక్ష్యం కావాలని రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) దక్షిణ భారత విశ్వవిద్యాలయాల వీసీల సమావేశం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ ' సౌత్ జోన్ వైస్ చాన్సలర్స్ మీట్ 2023 లో భావోద్వేగమైన ప్రసంగంతో స్ఫూర్తినింపారు. క్వాలిటీ రీసెర్చ్, కొత్త ఆవిష్కరణల ద్వారా లభించే పేటెంట్స్ సాధనలో భారత్ వెనుకబడిందన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ నినాదాన్ని విశ్వవిద్యాలయాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఆవిష్కరణలు, తద్వారా లభించే పేటెంట్స్ పెద్ద ఎత్తున సాధించాలన్నారు.




వివిద రాష్ట్రాల ఉపకులపతులను ఉద్దేశించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల విద్యావ్యవస్థల్లో జరగాల్సిన మార్పులు, రీసెర్చ్, ఆవిష్కరణలుపై స్ఫూర్తిదాయకమైన దిశానిర్ధేశం చేశారు. ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఇండియా నిలిచిందన్నారు. సామాజిక, ఆర్థిక రంగాలో అబివృద్ధిలో అగ్రగామిగా ఎదుగుతున్న ఇండియా విద్యారంగంలోను, ఆవిష్కరణల రంగంలోను సూపర్‌పవర్‌గా ఎదగాల్సిన అవసరముందన్నారు. భారత విశ్వవిద్యాలయాలు ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్రభాగాన నిలవాలన్నారు. రీసెర్చ్ అప్లికేషన్ల ప్రచురణలో ఇండియా భారీగా వెనుకబడిందన్నారు.

చైనా ఏటా 13.2 లక్షలు, అమెరికా 06.07 లక్షలు రీసెర్చ్ అప్లికేషన్లను ప్రచురిస్తుండగా ఇండియా 0.47 లక్షలు అప్లికేషన్లను మాత్రమే ప్రచురిస్తోందన్నారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎన్ఆర్ఎఫ్) విడుదల చేసిన గణంకాలు ఈ వాస్తవాలను వెల్లడిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితులను మార్చాల్సిన గురుతర బాధ్యత విశ్వవిద్యాలయాల వైస్‌ఛాన్సులర్‌పైనే ఉందన్నారు. ఈ పరిస్థితులను వైస్‌ఛాన్సులర్‌లు ఛాలంజింగ్‌గా తీసుకోవాలన్నారు. పరిశోధనల్లో నాణ్యత పెరిగే విధంగా విద్యార్థుల్లో ఆశక్తి పెంచడం, పరిశోధనల్లో నాణ్యత, మౌళికవ వసతుల కల్పన వంటి అంశాల్లో భారత విశ్వవిద్యాలయాల వీసీలు చురుగ్గా వ్యవహారించాలన్నారు. ఉత్తమమైన లీడర్‌షిప్‌లో ఇండియా అత్యంత సురక్షితంగా ఉందన్న ఆయన భారత్ లీడర్‌షిప్ లేనిదే ప్రపంచ దేశాల సమస్యలకు పరిష్కారం దొరకదన్నారు. ప్రపంచంలో యువత అధికంగా ఉన్న ఇండియా భవిష్యత్ ప్రపంచంలో అగ్రగామిగా నిలవాల్సిన అవసరముందన్నారు. మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రీ ఆహార అభివ-ద్ధి పరంగా, రక్షణపరంగా బలోపేతం చేసేందుకు పిలుపునిచ్చిన జై కిషాన్, జై జవాన్ నినాదాలను ఆయన వీసీలకు గుర్తు చేశారు. ఇదే రీతిలో వైఎస్‌ఛాన్సులర్‌లు విశ్వవిద్యాలయాల పనితీరు మార్పుకు, విద్యావ్యవస్థలో నూతన ఒరవడికి నాంది పలకాలన్నారు. బిల్డప్ యువర్ నాలెడ్జి, బిల్డప్ యువర్ ఓన్ పవర్, బిల్డప్ యువర్ నేషన్ దిశగా విద్యార్థులను సమాయత్తం చేయాలని, ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యావేత్తలుగా ఈ గురుతర భాద్యతను వైస్‌ఛాన్సులర్‌లు నిర్వర్తించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఏఐయూ ప్రత్యేక సంచికను గవర్నర్ ఆవిష్కరించారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో పాటు ఏఐయూ ప్రతినిధులు గవర్నర్‌ను సత్కరించారు. అనంతరం ఏఐయూ, యాప్సీ ప్రతినిధులకు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సమక్షంలో జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయూ అధ్యక్షుడు ఆచార్య సురంజన్‌దాస్, కార్యదర్శి పంకజ్ మిట్టల్, యాప్సీ ఛైర్మన్ ఆచార్య హేమచంద్రరెడ్డి, ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి సిసోడియా, ఉన్నత విద్యమండలి ఉపాధ్యక్షులు కె.రామ మోహన రావు, ఏయూ రెక్టార్



ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, వీసీల మీట్ సమన్వయకర్తలు ఆచార్య కె.రాంజీ, ఆచార్య బి.మోహన వెంకట రామ్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఆచార్య విజయమోహన్, ఆచార్య షారోనురాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆరంభంలో ఏయూ సంగీత విభాగం విద్యార్థులు ప్రదర్శించిన ఎందరో మహానుభావులు నృత్య రూపకం అందరినీ మంత్రముగ్దులను చేసింది.




## అభివృద్ధి, భవిష్యత్ విజన్



ఆంధ్రవిశ్వవిద్యాలయం అబివృద్ధితో పాటు భవిష్యత్ విజన్‌ను వీసీలో మీట్ వేదికగా వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. 97 ఏళ్ల ప్రస్థానంలో ఏయూ సాధించిన ఘనతలను ఆయన ప్రస్తావించారు. తన ప్రయాణంలో ప్రతిష్టాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయం అలుమ్ని సభ్యులు 2 పద్మ విభూషణ్, 1 పద్మ భూషణ్, 5 పద్మశ్రీ, 5 శాంతి స్వరూప్ అవార్డులను పొందారన్నారు. ఏయూ నుంచి ప్రాతినిధ్యం వహించిన సర్ సీవీ రామన్, సీఆర్ రావు వంటి ఎందరో మేధావులు వారి పరిశోధనలు, ఆవిష్కరణలతో వర్సిటీ ఖ్యాతిని ప్రపంచానికి చాటారన్నారు. స్వాతంత్ర భారతావనికి ద్వితీయ ప్రథమ పౌరుణ్ని అందించడంతో పాటు అంతర్జాతీయంగా, సామాజికంగా లక్షల మంది విద్యార్థులను ఏయూ అనుసంధానం చేసిందన్నారు. రాజకీయ ప్రముఖులుగా, వ్యాపార వేత్తలుగా, శాస్త్ర వేత్తలుగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దినఘనత ఏయూకు దక్కుతుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రవేశ పెట్టిన ఆత్మనిర్భర్ భారత్‌ను అందిపుచ్చుకొని విద్యార్థులను సమాజ ఉపయుక్తంగా, పరిశ్రమల అవసరాలకు అనుగునంగా, అంతర్జాతీయంగా అనుసంధానం చేస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఏయూలో నెలకొల్పిన టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ 34 స్టార్టప్‌లకు వేదికగా నిలుస్తోందన్నారు. నాస్ కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ 17 స్టార్టప్‌లను తీర్చిదిద్దిందన్నారు. అవంతి ఫీడ్స్‌తో ఏర్పాటు చేసిన స్కిల్ సెంటర్, ఫుడ్ ప్రోసెసింగ్, టెస్టింగ్ ఇంక్యుబేషన్ సెంటర్, ఫార్మ టెస్టింగ్ లాబరేటరీ, మెడికల్ జెనిటిక్స్ రీసెర్చ్ సెంటర్, టికాబ్స్ఇ వంటివి విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నాయన్నారు. విభిన్న పరిశ్రమల సహకారంతో ఏర్పాటైన 18 చైర్ ప్రొఫెసర్‌లు, 1000 మార్కు దాటిన విదేశీ విద్యార్థుల సంఖ్య ఏయూ ప్రగతి విజన్‌కు నిదర్శనమన్నారు.

## రీకనెక్ట్ ద నాలెడ్జి



విజ్ఞానాన్ని పున:సమీక్షించాల్సిన అవశ్యకతను అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ అద్యక్షుడు ఆచార్య సురంజన్ దా స్ వివరించారు. సాఫ్ట్ వేర్, మెడికల్, ఇంజినీరింగ్ రంగాల్లో పాశ్చాత్య దేశాలు గణనీయమైన అబివృద్ధిని సాధిస్తున్నాయన్నారు. ఆయా రంగాల్లో పరిజ్ఞానం కోసం చాలా వరకు భారత్ పాశ్చాత్య దేశాలపైనే ఆదారపడుతొందన్నారు. ఈ పరిస్థితికి స్వస్తిపలికే దిశగా విద్యార్థులను ముందుకు నడపాల్సిన బాధ్యత విశ్వవిద్యాలయాలపై ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా పరిశోధక విద్యార్థులలో నేర్చుకోవాలనే తపన, నూతన పరిజ్ఞానం, ఆవిష్కరణలు వైపు నడిపించాలన్నారు. దేశీయ జ్ఞానాన్ని పెంపొందించినపుడే ఇండియా సూపర్ వపర్‌గా ఎదుగుతుందన్నారు. ఆంగ్లంతో పాటు స్థానిక భాషల్లో పరిశోధనలను విస్తృతం చేయ్యాలన్నారు. ఆచార్యులు సైతం కొత్త అంశాలపై పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. విజ్ఞానంతో కూడిన ఆచార్యులు భోదనే నాలెడ్జి కలిగిన సమాజాన్ని ఆవిష్కరించగలదన్నారు. 98 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ఏఐయూలో 924 విశ్వవిద్యాలయాలు సభ్యత్వం కలిగి ఉన్నాయన్నారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఏఐయూ చేస్తున్న కృషిని వివరించారు.

## రీఫార్మింగ్ హాయ్యర్ ఎడ్యుకేషన్

ఉన్నత విద్యలో సంస్కరణలకు ఏపీ ప్రభుత్వ చేపడుతున్న కార్యచరణను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి వివరించారు. ఏపీలో 53 విశ్వవిద్యాలయాలు, 2601 కళాశాలల ద్వారా 19,87, 618 మంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉన్నత విద్యలో చేపడుతున్న సంస్కరణలను, యాప్సీ భవిష్యత్ విజన్‌ను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో ఉన్నత విద్య పటిష్టతకు రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి ప్రత్యేక విజన్‌తో పనిచేసున్నట్లు తెలిపారు. సమ్మిళిత, నాణ్యమైన విద్యను అందించే విధంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ఫలితంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. స్టేట్ రీసెర్చ్ బోర్డ్ ద్వారా ఆవిష్కరణకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని వివరించారు. జగనన్న విద్యాదీవెన ద్వారా 11.26 లక్షల మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యను అందిస్తోందన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలుకు, ఎడ్యుకేషన్ రిఫార్మస్‌కు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నకృషిని తెలిపారు.



# అంతర్జాలంలోకి ఏయూ చారిత్రక సంపద



**డిజిటలైజ్డ్ తాళపత్ర గ్రంథాల క్లౌడ్‌ను ఆవిష్కరించిన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్**

**2.16 లక్షల తాళపత్రాలను డిజిటలీకరించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం**

**విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యం.. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**అందుబాటులోకి తెలుగు, సంస్కృతం, తమిళం, బెంగాళీ, ఒడిశా తాళపత్ర సంపద**




తాళపత్రాలు, శాశనాలలో ప్రాచీన విజ్ఞానాన్ని వెలికి తీస్తామంటూ భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రకటనలకు ఆంధ్ర విశ్వ విద్యాలయం ఇప్పటికే కార్యరూపం ఇచ్చింది. రెండేళ్ల క్రిందటే, ఏయూలో నిక్షిప్తమైన చారిత్రక తాళపత్ర గ్రంథాలను డిజిటలీకరించడం ప్రారంభించింది. ఇటీవల ఈ పక్రియ పూర్తికాగా దక్షిణ భారత వీసీల సమావేశం ప్రారంభ వేదికపై రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ బటన్ నొక్కి ఈ చారిత్రక సంపదను క్లౌడ్ సర్వర్ లోకి ఆవిష్కరించారు. విలువైన ఈ చారిత్రక సంపదను పరిశోధకులు, ఔత్సాహికుల కోసం అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా గా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విలువైన ఈ సంపదను భావితరాలకు అందించాలనే వర్సిటీ సంకల్పం నేడు సాకారమయ్యిందన్నారు. ఈ గ్రంథాల్లో ఎంతో విలువైన సమాచారం దాగివుందన్న ఆయన వాటిన భవిష్యత్ తరాలను అందిపుచ్చుకోవాలన్నారు. చారిత్రాత్మకమైన వీటి ఆవిష్కరణ కార్యక్రమం గౌరవ గవర్నర్ చేతుల మీదగా జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయూ, యాప్సీ ప్రతినిధులతో పాటు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, ఏయూ అంబేడ్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీ చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఇదీ చారిత్రక ప్రాధాన్యం;

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని డాక్టర్ వీఎస్ కృష్ణ గ్రంథాలయంలో 120 నుంచి 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన 2.62 లక్షల పురాతన తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. వీటిని 1100 మంది రైటరన్స వర్సిటీకి అందజేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే వీటి సంరక్షణపై అంతగా దృష్టిసారించకపోవడంతో దశాబ్ధాలుగా ఇవి మరుగున పడ్డాయి. దాదాపు 15 వేల వరకు తాళపత్ర గ్రంథాలు నిర్వీర్యమయ్యాయి. దీంతో వీటి చారిత్ర ప్రాధాన్యతను గుర్తించిన వర్సిటీ యంత్రాంగం వీటిని డిజిటలైజ్ చెయ్యాలని నిర్ణయించింది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సంకల్పంతో ఈ నిర్ణయం పట్టాలెక్కింది. అనేక అవాంతరాలు ఎదురైనప్పటికీ బెంగుళూరుకు చెందిన ఓ సంస్థకు ఈ బాధ్యతను అప్పగించారు. తెలుగు, సంస్కృతం, తమిళం, మళయాళం, కన్నడం, బెంగాలీ, ఒరియా భాషల్లో ఉన్న 2.16 లక్షల తాళపత్రాల గ్రంథాలను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేశారు. రెండేళ్ల



కృషి ద్వారా చారిత్రాత్మకమైన ఈ విజ్ఞానాన్ని పరిశోధకులు, ఔత్సా హికులకు క్లౌడ్ సర్వర్ ద్వారా గవర్నర్ అందుబాటులోకి తెచ్చారు.

## సీఎం ఆలోచనలకు రూపం

తాళపత్ర గ్రంథాల డిజిటలైజేషన్ ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్‌కు నిలువెత్తు తార్కాణంగా నిలిచింది. దశాబ్ధాలుగా మరుగునపడిన ఈ చారిత్రక సంపదను వెలికితీసిన ఆయన వీటిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో ముందడుగేశారు. గతంలో పలువురు వీసీలు ఈ ఆలోచన చేసినప్పటకీ అనేక సవాళ్ల నేపథ్యంలో అది కార్యరూపం దాల్చలేదు. అయితే సమర్థవంతంగా ఆయా సవాళ్లను ఎదుర్కొంటూ లైబ్రరీ అధికారులను, యంత్రాంగాన్ని రెండేళ్ల పాటు పరుగులు పెట్టించిన వీసీ ప్రసాదరెడ్డి దశాబ్ధాల ఈ కలను సాకారం చేశారు. విజ్ఞానాన్ని పంచే కేంద్రాలుగా విశ్వవిద్యాలయాలు నిలవాలనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారి సూచనలకు అనుగుణంగా ఈ చారిత్రక విజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాటు సీఎం మార్గనిర్ధేశానికి అనుగుణంగా విద్యార్థుల పారిశ్రామిక అనుసందానం, అంతర్జాతీయ యూనివర్సిటీలతో అవగాహన ఒప్పందాలు వంటి అంశాల్లో చురుకైన పాత్ర పోసిస్తూ ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని ముందుకు నడిపిస్తున్నారు.

# ఏయూ విద్యార్థినికి రికార్డు ప్యాకేజీ

▶▶ మొదటి పేజీ తరువాయి

సిబ్బంది తొలి నుంచి నాకు అండగా నిలిచారు. జాబ్ సాధన విషయంలో ఆచార్యులు గైడెన్స్ నాకు ఎంతగానో ఉపయోగపడింది. ఇంటర్న్ షిప్ సమయంలో విభాగంలో పలు పరీక్షలకు హాజరుకాలేని పరిస్థితి ఉండడంతో విభాగం ఆచార్యులు నాకోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. మంచి ఉద్యోగ అవకాశం నేను సాధించాలనే ఆకాంక్షతో వారందరూ అందించిన సహకారం మరువలేనిది. ప్లేస్‌మెంట్ సెల్ సహకారం పూర్తి స్థాయిలో అందిపుచ్చుకున్నాను. వారి గైడెన్స్‌తో అనేక ఇంటర్వ్యూలకు హాజరైన నేను కొలువు సాధించగలిగాను.

### నిరంతర సాధనతోనే:

సాఫ్ట్వేర్ డెవలమెంట్ అంశాలపై నిరంతరం చేసిన సాధన.. ఎంపికకు దోహదపడింది. విద్యార్థులెవరైనా సందేహాలు వ్యక్తం చేసినా నివృత్త చేస్తూ సబ్జెక్టు పట్టు పెంచుకోవడం కలిసి వచ్చింది. సిస్కో, అమెజాన్ లలో రెండేసి నెలలు ఇంటర్న్షిప్ చేసిన అనుభవం కూడా దోహదపడింది. ఎంసెట్లో 823వ ర్యాంకు వచ్చింది. త్వరలో ఉద్యోగంలో చేరానున్నాను.

### విద్యార్థులకు నేనిచ్చే సలహా

సాఫ్ట్‌వేర్ రంగంలో కొలువు సాధించాలనే విద్యార్థులు పూర్తి స్థాయిలో ఆ రంగంపై అవగాహన పెంచుకోవాలి. వారి ఎంచుకున్న అంశంలో పూర్తి ప్రావీణ్యం సాధించడం కోసం కృషి చేయాలి. ప్రస్తుతం కోడింగ్, డాటా స్ట్రక్చర్ ఆల్గారిథమ్‌లో నైపుణ్యం ఉన్న వారికి మంచి ఉద్యోగ అవకా శాలు ఉన్నాయి. ఆన్‌లైన్ సేవలు, సోషల్ మీడ యా ద్వారా ఐటీ కంపెనీలలోని అవకాశాలు, నోటిఫికేషన్‌ల వివరాలు, ఇంటర్వ్యూలు ఎదు ర్కొనే ప్రావీణ్యం అనేకమంది సీని యర్ ఎనలిస్ట్‌లు పంచుకుం టున్నారు. ఆయా బ్లాగులను ఫాలో కావడం ద్వారా అవకా శాలను ఒడిసి పట్టడంతో పాటు, మెలకువలను గ్రహించవచ్చు.

### ప్లేస్‌మెంట్ సెల్ సహకారం అందిపుచ్చుకోవాలి



ఉద్యోగ సాధనలో ఈశ్వరి ప్రియ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ సహకారాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంది. తొలి నుంచి ట్రేకర్ ర్యాంకింగ్‌లో అవసరమైన ప్రాక్టీస్ చేసింది. పలు కంపెనీలలో ఇంటర్న్‌షిప్‌ల ద్వారా నైపుణ్యాన్ని అభివృద్ధి చేస్తుంది. పలు కంపెనీల నుంచి ఆఫర్లు పొందడంతో పాటు అమెరికాకు చెందిన అట్లాసియన్ కంపెనీలో అత్యధిక ప్యాకేజీతో కొలువు సాధించింది. ఈశ్వరి ప్రియను వర్సిటీ జూనియర్ విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకొని ఉన్నత ఉద్యోగాలు పొందడం ద్వారా మరిన్ని ఘనతలు సాధించాలి.

-జి.వి.ఆర్.మూర్తి, డైరెక్టర్ ప్లేస్‌మెంట్స్, ఏయూ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్

# అభివృద్ధి చోదకంగా బడ్జెట్ నిలవాలి

**-విశ్వవిద్యాయాలకు జిఎస్‌టిలో మినహాయింపు కల్పించాలి**

**ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**




అభివృద్ధి చోదకంగా బడ్జెట్ నిలవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగం సమావేశ మందిరంలో నిర్వహించిన 'యూనియన్ బడ్జెట్ 2023' చర్చ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలకు జిఎస్‌టి నుంచి మినహాయింపు ఇవ్వడం, కొంత వెసులుబాటు కల్పించడం ఎంతో అవసరమని సూచించారు. డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పను కేంద్రం ప్రత్యేక దృష్టి సారించడం శుభ పరిణామమన్నారు. ఇది ప్రగతిశీల ఆలోచనగా నిలుస్తుందన్నారు. భవిష్యత్ అంతా సాంకేతిక విప్లవానికి, సవాళ్లకు ఆస్కారం ఉంటుందన్నారు. దీనికి అనుగుణంగా యువతరం తమను తాము మెరుగుపరచుకోవాలన్నారు. త్వరలో కామర్స్‌మేనేజ్ మెంట్ విభాగాన్ని స్కూల్‌గా మార్పు చేస్తామన్నారు. అదే సమయంలో విభాగంలో నూతనంగా ఇక్యుబేషన్ సెంటర్‌ను నెలకొల్పి, స్టార్టప్ కల్చర్‌ని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఏయూలో అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ స్టార్టప్ ఎకో సిస్టంను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలతో పోటీ పడుతూ ధీటుగా పనిచేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో ఇప్పటికే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను నెలకొల్పి ఏయూ సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, సింహపురి వర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.సుదర్శన రావు, చార్టెడ్ అకౌంటెంట్ ఆకుల చంద్రశేఖర్, పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డి.ప్రభాకర రావు, ఏయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డిసిఎంఎస్ విభాగాధిపతి ఆచార్య జాలాది రవి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నిపుణులు కేంద్ర బడ్జెట్‌పై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# ఫలవంతమైన చర్చ... అదిరే ఆతిథ్యం

- ఏఐయూ వీసీల సమావేశం నిర్వహణపై సర్వత్రా హర్షం
- ఏయూ నిర్వహణ ఏర్పాట్లు, ఆతిథ్యం బాగున్నాయంటూ కితాబు
- ఫలవంతమైన చర్చలకు, భవిష్యత్ మార్పునకు దిక్సూచిగా నిలిచాయన్న వ్యక్తలు







సౌత్ జోన్ వైస్ చాన్సలర్స్ మీట్ -2023ను ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహించిన తీరుపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది. 100 మంది వీసీలు పాల్గొన్న ఈ సమావేశాలు ప్రారంభ కార్యక్రమంలో ఏపీ గవర్నర్ భిశ్వభూషన్ హరిచందన్ చేసిన స్ఫూర్తిదాయక ప్రసంగం వీసీల కార్తవ్య బాధ్యతను, ఉన్నత విద్యారంగంలో జరగాల్సిన మార్పులను ఆవిష్కరించింది. 'రీసెర్చ్ అండ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రాన్సుర్‌మేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్' అంశంపై ఈ రెండు రోజుల సమావేశాలు ఫలవంతమైన చర్చకు వేదికగా నిలిచాయి. ప్రారంభ కార్యక్రమం అనంతరం వీసీలు ఆయా టెక్నికల్ సెషన్స్‌లో పాల్గొని ఉన్నత విద్య బోధనలో చేపట్టాల్సిన సంస్కరణలపై విస-్తతంగా చర్చించారు. రీసెర్చ్ ఫండింగ్, ప్రొమోటింగ్ క్వాలిటీ అండ్ రిలవెంట్ రీసెర్చ్, లింకింగ్ టీచింగ్ అండ్ రీసెర్చ్ అంశాలపై సౌత్ జోన్ వైస్‌ఛాన్సలర్స్ మీట్ విస-్తతంగా చర్చలు జరిపింది. పరిశోధనల్లో నాణ్యత, ఆవిష్కరణలు, సాంకేతికత వినియోగం అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలను, అందిపుచ్చుకోవాల్సిన విజ్ఞానంపై వారి వారి అభిప్రాయాలను వీసీలు అందిపుచ్చుకున్నారు.

## అదిరే అతిథ్యం..

సౌత్ జోన్ వీసీల సమావేశం నిర్వహణకు ఆంధ్రవిశ్వవిద్యాలయం అద్భుతమైన ఏర్పాట్లు చేసింది. ప్రారంభ కార్యక్రమం నుంచి ముగింపు కార్యక్రమం వరకు అన్నింటా వర్సిటీ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా ఏర్పాట్లు చేశారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సూచనలకు అనుగుణంగా మీట్ సమన్వయకర్తలు ఆచార్య రాంజీ, ఆచార్య మోహన్‌వెంకటరావమ్‌లు ఏర్పాట్లులో అన్నింటా అతిధులు మన్ననలు అందుకున్నారు. ప్రారంభ వేదికతో పాటు మూడు టెక్నికల్ సెషన్స్‌లోను విస-్తతంగా ఏర్పాట్లు చేశారు. ఫలవంతమైన చర్యలకు సానుకూల వాతావరణాన్ని కల్పించారు. అతిథులకు వసతి, భోజనం ఏర్పాట్లుపైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. 15 ప్రతిష్టాత్మక హెూటల్స్‌లో బస కల్పించడంతో పాటు ఆంధ్ర రుచులతో కూడిన వంటకాలను ఆస్వాదించే విధంగా భోజన ఏర్పాట్లు చేశారు. దీంతో ఈ మీట్ నిర్వహణకు ఏయూ చేసిన ఏర్పాట్లుపై సర్వత్రా ప్రశంసలు అందాయి.

## అన్నింటా ఏయూ అద్భుత ఏర్పాట్లు



ఈ సమావేశాల్లో భాగంగా పతిష్టాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయం అన్నింటా అద్భుత ఏర్పాట్లు చేసింది. మీట్‌కు నిర్వహణ ఏర్పాట్లు పూర్తి సంస-్తి నిచ్చాయి. టెక్నికల్ సెషన్స్ నిర్వహణ, భోజనం ఏర్పాట్లు, వసతి సౌకర్యంలో తీసుకున్న శ్రద్ధపై హర్షణీయం. ఏఐయూకు 98 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. ఏఐయూలో 924 విశ్వవిద్యాలయాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఏఐయూ పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. ఉన్నత విద్యాలో విప్లవాత్మక మార్పుకు దేశంలోని వర్సిటీలు అన్ని సహకారం అందించాలి. పరిశోధనల నాణ్యత , ఆవిష్కరణలు పేటెంట్‌ల సంఖ్య మరింత పెరిగేందుకు క-షి చేయాలి.

– డాక్టర్ పంకజ్ మిట్టల్,
ఏఐయూ సెక్రటరీ జనరల్

## భవిష్యత్తుకు మార్గ నిర్దేశం



ప్రస్తుత విద్యావ్యవస్థలోని సమస్యలను ఎలా పరిష్కరించాలి. వస్తున్న మార్పులకు అను గుణంగా విద్యా విధానాలను ఏవిధంగా మార్పులు జరగాలి, ఇంజినీ రింగ్, వ్యవసాయం, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో ఎలాంటి సంస్కరణలు అవసరం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించాం. బహుళ నైపుణ్యంతో కూడిన విద్యార్థులు కోసం భవిష్యత్తు ప్రపంచం ఎదురుచూస్తుంది. ఆ దిశగా నైపుణ్యాల పెంపునకు ఏం చేయాలో మార్గదర్శకాలు చేయడం జరిగింది. ఏపీలో నూతన విద్యా విధానం 2020 రాకముందు నుంచే కొన్ని సంస్కరణలను తీసుకొచ్చి అమలు చేస్తున్నాం.

– ఆచార్య కె. రామ్మోహనరావు,
వైస్ చైర్మన్, ఏపీ ఉన్నత విద్యామండలి

## మార్పులకు నాంది



నూతన విద్యా విధానాన్ని ఏవిధంగా ముందుకు తీసుకువెళ్లాలనేది ఉపకులపతుల సలహాలు తీసుకునేం దుకు ఈ సమావేశం దోహదపడింది. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలన్నదే నూతన విద్యా విధానం లక్ష్యం. ఎంబీబీఎస్ చదివిన వారికి హౌస్సర్జన్ కింద ఏడాది శిక్షణ ఉంటుంది. అటువంటిదే ప్రతి డిగ్రీలో ఉండేలా నూతన విద్యా విధానం కింద తీసుకొస్తున్నారు. డిగ్రీలో చేరిన వారు ఆర్థిక సమస్యలు, వేరే చోట ఉద్యోగం రావడంతో మధ్యలో మానేసినా మళ్లీ నచ్చినపుడు వచ్చి డిగ్రీ పూర్తిచేసుకునే అవకాశం ఇప్పుడు ఉంది. దీంతో డిగ్రీలు పొందేవారి సంఖ్య పెరుగుతుంది. పరిశోధనల పెంపునకు ఆస్కారం కలుగుతుంది.

– ఆచార్య జీఎస్ఎన్ రాజు, ఉపకులపతి,
సెంచూరియన్ విశ్వవిద్యాలయం

## ప్రతిష్టాత్మక ఘట్టం



ఉన్నత విద్యకు దిశా నిర్దేశం చేసే ప్రతిష్టాత్మక ఘట్టానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం వేదిక కావడం అభినందనీయం.

ఆంధ్రా యూనివర్శిటీలో జరిగిన రెండు రోజుల సౌత్ జోన్ వైస్ ఛాన్సలర్ల సమావేశం ఫలవంతంగా జరిగింది. భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సిగ్ వివరించిన విధంగా ఏయూ డెస్టినీ నగరంలో ఒక అద్భుతమైన విశ్వవిద్యాలయం అన్న మాటకు ఈ సమావేశాలు జరిగిన తీరు అద్దం పట్టింది. ఇంతటి గొప్ప విశ్వవిద్యాలయం ఇప్పుడు విజనరీ వైస్ ఛాన్సలర్ చేత నిర్వహించబతొండడం అభినందనీయం. ఆంధ్రా యూనివర్శిటీతో నాకున్న అనుబంధంలో గడిచిన నాలుగు దశాబ్దాలలో ఇంతటి గొప్ప ఘట్టాన్ని ఎప్పుడూ చూడలేదని చెప్పగలను. వర్సిటీ యంత్రాంగానికి హృదయపూర్వక అభినందనలు.

– ఆచార్య వై.సత్యనారాయణ,వ్యవస్థాపక వీసీ,
దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ.

## ఏయూ ఖ్యాతిని పెంచాయి



ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక నిర్వహించిన ఈ సౌజన్యం విశ్వవిద్యాలయాల బీసీల సమావేశం ఏయూ ఖ్యాతిని మరింత పెంపొందించింది. గవర్నర్ స్ఫూర్తిదాయక ప్రసంగం ఉన్నత విద్యలో సంస్కరణలు చాటి చెప్పింది. 1962 నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయంతో నాకు అనుబంధం ఉంది. ఉన్నత విద్యకు సబగులు ఇలాంటి కార్యక్రమాన్ని నేను తొలిసారి చూస్తున్నాను. ఈ సమావేశాలు నిర్వహణ తీరు, అతిధులకు కల్పించిన సౌకర్యాలు విసి ప్రసాద్ రెడ్డి విజనరీకి, నిబద్ధతకు కొలమానంగా నిలిచాయి.

– బలరామకృష్ణ,
టీఎస్ఆర్ అండ్ టీబీకే కళాశాల



ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒక అద్భుతమైన ప్రాంగణంగా కనిపిస్తుంది. ఇక్కడ విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనలో చాలా ముందున్నారు. ఏయూలో పరిశీలించినవాటిలో ఇన్నోవేషన్ సెంటర్, స్టార్టప్, అమెరికన్ కార్నర్, ఎంతో అద్భుతంగా ఉంది. మేము అంతా క్యాంపస్‌ను పర్య వేక్షించాము. వర్సిటీలో క్రమశిక్షణతో కూడిన ఆహ్లాద కర వాతావరణం కనిపించింది. పూర్వ యూనివర్సిటీ గా ఖ్యాతి గాంచిన ఆంధ్రా యూనివర్సిటీ లో అన్ని సదుపాయాలు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, యూనివర్సిటీ అధికారులు ఎంతో చక్కగా సమకూర్చారు. వారికి అభినందనలు

**– డాక్టర్ ఎస్. గీతామహాలక్ష్మి**
**వీసీ, ఎంజీఆర్ మెడికల్ యూనివర్సిటీ, చెన్నై**



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చాలా ఓల్డెస్ట్ యూనివర్శిటి ఇక్కడ చదివిన వారు ప్రపం వ్యాప్తంగా ఉన్నారు. ఎంతో మంతి శాస్త్రవేత్తలుగాను, వ్యాపార ప్రముఖులుగాను, విద్యా వేత్తలుగాను విరజిల్లారు. ఇంత ప్రతిష్ట గల యూనివర్శిటిలో వీసీ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. వర్సిటి చాలా చక్కగా ఉంది ఎయులో ఎక్కడ చూసినా మంచి వాతావారణం, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఎంతో చక్కగా వీసీ ల మీట్ ఏర్పాటు చేసి ఎటువంటి లోటు పాట్లు లేకుండా మంచిగా చూసారు. వీసీ ధన్యవాదాలు,పూర్వ విద్యార్థులు సహాకారం తీసుకుని కోట్లాది రూపాయులతో హాస్టల్ భవనాలు నిర్మంచడం డైనమిక్ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికే చెల్లింది.

**–డాక్టర్ఎస్.రమాదేవిఫణి**
**ఎడిటర్,ఏఐయూ, న్యూఢీల్లీ**



క్వాలిటీ రిసెర్చ్ చక్కని కార్యక్రమం, యూనివర్శిటియాజమాన్యం కూడాచక్కని రిసీవింగ్ చేసుకున్నారు. చక్కని వాతావరణంలో చక్కని వీసీ మీట్ నిర్వహించడం వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డికి దన్యవాధాలు వర్శిటి అభివృద్ది లో పయనిస్తుంది అనడానికి వీసీ ప్రసాదరెడ్డిని చెప్పవచ్చు. ఆంధ్రాయూనివర్శిటి,ఎఐయు, వీసీమీట్ నిర్వహించడం ప్రశనీయం, ఆంధ్రాయూనివర్శిటి అభివృద్ది చూసాం చాలా బాగుంది. ఇన్నోవేషన్, సెంటర్, ఇంకుబేషన్ సెంటర్,ద్వారా విద్యార్థులకు ఉపయోగపడే విదంగా నిర్వహిస్తున్నారు. వివిధ పూర్వవిద్యార్థులు సహాకారంతో భవన నిర్ణాలు చేస్తున్నారు. దీనికి కారణం వర్సిటి వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి డైనమిక్ గా పనిచేయడం వలన చాలా అభివృద్ది సాదించిందని భావిస్తున్నాను.

**– డాక్టర్ ఎస్.వి.కె. రెడ్డి,వైస్‌ఛాన్సలర్, విఐటి అమరావతి**



ఏఐయు దక్షణ భారత వీసీల సమావేశంలో పాల్గోనడం ఆనందంగా ఉంది. ఈ సమావేశం నిర్వహిస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం క్వాలిటి రీసెర్చ్, ట్రాన్సఫర్ మేటివ్ ఎడ్యుకేషన్ పై విస్రృతంగా సాంకేతిక సదస్సులు ఏర్పాటు చేసింది. పలు వేదికలపై జరిగిన ఈ సదస్సుల్లో పలువురు వీసీలు వారి విజ్ఞానాన్ని , పరిశోధన నాణ్యత పెంచడంలో చేపట్టాల్సిన చర్యలను సవివరంగా వివరించారు. వీసీల అభిప్రాయాలను, భవిష్యత్తు లక్ష్యాలపై ఈ సమావేశాల ద్వారా అర్ధవంతమైన చర్చలు జరిగాయి. అన్ని యూనివర్శిటిలు ఉన్నత విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ఈ సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయని భావిస్తున్నాను. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పరిశోధనా రంగాన్ని బలోపేతం, నూతన ఆవిష్కరణలు జరగడానికి మావంతు బాధ్యత నిర్వహిస్తాం.

**– ఆచార్య జి. కన్నబిరన్, డైరెక్టర్,ఐఐఐటి, చిత్తూరు.**



# ఈ వారం డాక్టరేట్లు

## ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో నళినీ కుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో అరసవల్లి నళినీ కుమారికి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ జి. శశిభూషణరావు సమక్షంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. నళీనీ కుమారిని విభాగపు ఆచార్యులు పరిశోధకులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

## అర్ధశాస్త్రంలో కామాకుల మూర్తికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ అర్ధ శాస్త్ర విభాగంలో కామాకుల ఎస్ మూర్తికి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ ఎన్. సుబ్బారావు సమక్షంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. కామాకుల ఎన్ మూర్తిని విభాగపు ఆచార్యులు పరిశోధకులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

## పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రాజ్‌కుమార్ రెడ్డకి డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంగంలో పల్లా రాజ్‌కుమార్ రెడ్డికి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ ఎన్. సుబ్బారావు పేటేటి ప్రేమానందం సమక్షంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ పి.వీర్రాజు, ఇతర ప్రొఫెసర్లు ఏయూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సమరెడ్డి సింహాద్రి, సూపరింటెండెంట్ దొండ సత్యనారాయణ, తోటి పరిశోదకులు, ఇతరి సిబ్బ ంది హర్షం వ్యక్తం చేశారు.

## కంప్యూటర్ సైన్స్ విభాగంలో శ్రీకాంత్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో కొల్లి శ్రీకాంత్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, ఆచార్య ఎన్.వి.ఇ.ఎస్ మూర్తిల సంయుక్త ఆద్వర్యంలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. శ్రీకాంత్‌ను విభాగపు ఆచార్యులు పరిశోధకులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

## రసాయనశాస్త్ర విభాగంలో సురేఖకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగంలో పిన్నింటి సురేఖకు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పాల్ డగ్లస్, డాక్టర్ హిమబిందు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. సురేఖను విభాగపు ఆచార్యులు పరిశోధ కులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

## బయో టెక్నాలజీ విభాగంలో తేజి డాక్టరేట్



**ఏఐఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ బయోటెక్నాలజీ విభాగంలో మేంద్రగుత్తి తేజకి డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ జి. సుధాకరల్ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. తేజను విభాగపు ఆచార్యులు పరిశోధ కులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

## జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో ఉమా సుస్మితకు పీహెచ్‌డీ



**ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి :** ఆంధ్రయూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో పెరపాకు ఉమా సుస్మితకు డాక్టరేట్ లభించింది. ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. పాల్ డగ్లస్, చల్లా రామకృష్ణ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ అందజేసి అభినందించారు. సురేఖను విభాగపు ఆచార్యులు పరిశోధ కులు, సిబ్బంది. హర్షం వ్యక్తం చేశారు.

# నేటి సమాజానికి గాంధీ ఆలోచనలు ఎంతో అవసరం



## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి : నేటి సంఘర్షణతో నడిచే సమాజానికి గాంధేయ ఆలోచనలు ఎంతగానో ఉపయోగ పడతాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి అన్నారు. జనవరి 30న ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆఫీస్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి వీసీ పూలమాల వేసి ఘగనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సమాజంలో ప్రతి ఒక్కరూ సంఘర్షణతో కొట్టు మిట్టాడుతున్నారని, అటువంటి వారికి గాంధీ అధ్యయన కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గాంధీ సిద్ధాంతాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమా లు నిర్వహిస్తోందన్నారు. రెక్టార్ ప్రొఫెసర్ కె.సమత, అకడమిక్ అఫైర్స్ డీన్ ప్రొఫెసర్ కిషోర్‌బాబు, గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ, విద్యాశాఖాధిపతి డాక్టర్ షారోన్ రాజు, ఎన్.ఎస్.ఎస్. కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ హరనాథ్, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు. గాంధీజీకి నివాళులర్పించిన అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ప్రెసిడెంట్ ప్రొఫెసర్ రంజన్‌దాస్, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జీడీ శర్మ, సెక్రటరీ జనరల్ డాక్టర్ పంకజ్ మిట్టల్, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఏయూ సెక్యూరిటీ సిబ్బందికి నూతన యూనిఫారం పంపిణీ

## 115 మంది సిబ్బందికి నూతన దుస్తులు

## రూ 4.54 లక్షలతో సమకూర్చిన ఏయూ అధికారులు

ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి : ఆంధ్రవిశ్వవిద్యా లయం సెక్యూరిటీ విభాగంలో పనిచేస్తున్న 115 మంది ఉద్యోగులకు నూత త దుస్తులతో పాటు 9 వస్తువులతో కూడిన యూనిఫారం కిట్‌ను అందజేశారు. బుధవారం ఏయూ పరిపాలనా భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రా రెడ్డి చేతుల మీదుగా వీటికి సెక్యూరిటీ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఆత్మ గౌరవంతో జీవనం సాగించాలన్నారు. విశ్వవిద్యాలయాన్ని మనస, వాచ, కర్మణ పనిచేయాలన్నారు. సుశిక్షితులైన భద్రతా సిబ్బంది అనుక్షణం ఏయూను సంరక్షించాలన్నారు. మనస్ఫూర్తిగా ఏయూ కోసం పనిచేయాలన్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని ఆశిస్తూ ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఉన్నత విద్య మండలి ఉపాధ్యక్షుడు



ఆచార్య కె.రామ మోహన రావు, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ముఖ్య భద్రతా అధికారి మహ్మద్ ఖాన్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య ఏ.పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# జియో ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో వసెదా యూనివర్సిటీ ప్రతినిధులు



ఏయూన్యూస్, జనవరి–ఫిబ్రవరి : ఆంధ్రా యూనివర్సిటీ జియో ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్‌ను ఫిబ్రవరి 2న జపాన్ దేశంలోని, టోక్యో నగరంలో ఉన్న వాసెదా యూనివర్సిటీ ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆ యూనివర్సిటీ జియోమార్ఫాలజీ ప్రొఫెసర్, ప్రొఫెసం కుమో సుమికో జికో ఇన్‌ఫర్మేషన్ ప్రాధాన్యతను వివరించారు. జియోస్పటియల్ టెక్నాలజీ, ఫీల్డ్ వర్క, గ్రౌండ్ త్రూ వెరిఫికేషన్ అనే విషయాలను వివరించారు. ప్రఫెసర్ కుమోసుమికో గతంలో ప్రొఫెసర్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో 2010–11లో కేజీ బేషిన్‌లో జియోమార్ఫాలజిక్ ఇన్విస్టిగేషన్స్ చేసినట్లు పేర్కొన్నారు. జియో ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొఫెసర్ వజీర్ మహ్మద్ మాట్లాడుతూ వసెడా యూనివర్సిటీ కొలాబరేషన్‌తో రీసెర్చ్ వర్క్ చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ కుమో సుమికోను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కాలర్స్, బీటెక్, ఎంటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజ సమస్యలకు యువత పరిష్కారాలు చూపాలి

## యువతరం ఆలోచనలు స్వీకరిస్తూ ప్రోత్సహిస్తాం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి : సమాజ సమస్యలకు యువత పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో ఏయూ జాగ్రఫీ విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ' అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఇన్ ద 21 సెంచరీ–ఇష్యూస్ అండ్ చాలెంజెస్'ను ఆయన ప్రారంభించారు. అనంతరం వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ 2035 నాటికి భారతీయ జనాభాలో 50 శాతం మంది పట్టణాలో నివాసాన్ని ఏర్పరచుకుంటారన్నారు. ఉపాధి, అవకాశాలను వెతుక్కొంటూ పట్టణాలకు వలసలు పెరుగుతాయన్నారు. ప్రపంచ గతిని మార్చేసే శక్తి ఆలోచనలకు ఉందని, యువత మస్తిష్కాలు నవ్య ఆలోచనలకు స్థానం కల్పిస్థాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి సహకారంతో విశ్వవిద్యాలయంలో విభిన్న రంగాలలో మౌళిక వసతుల కల్పన చేపడుతున్నామన్నారు. యువత సమాజ బాధ్యతను స్వీకరించా లన్నారు. జీవీఎంసీ కమీషనర్, విభాగ పూర్వ విద్యార్థి పి.రాజ బాబు మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో నిపుణులు అందించే సూచనలు నివేదిక రూపంలో తమకు అందించాలని, విశాఖ నగర అభివృద్ధిలో వీటిని వినియోగిస్తామన్నారు. పర్యావరణాన్ని సంరక్షిస్తూ అభివృద్ధి చేయడానికి అనువైన సూచనలు అందించాలన్నారు. ఇటువంటి సదస్సులు జీవీఎంసీకి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. ఏయూ ప్రాంగణం పరిశుభ్రంగా తీర్చిదిద్దడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ఢిల్లీ నుంచి వచ్చిన ఉన్నతాధికారులు ఏయూను సందర్శించి ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఇంత పరిశుభ్రంగా ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, అలహాబాద్ వర్సిటీ జాగ్రఫీ విభాగ ఆచార్యులు హెచ్.ఎన్ మిశ్ర, సదస్సు కన్వీనర్ ఆచర్యా టి.వెంకట కృష్ణ, విభాగ ఆచార్యులు పి.సునీత, ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు.

# జియో ఇంజినీరింగ్‌ను సందర్శించిన పలువురు ఆచార్యులు



ఏయూ న్యూస్, జనవరి–ఫిబ్రవరి : ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన జియో ఇంజినీరింగ్ విభాగాన్ని ప్రముఖ ఆచార్యులు, అలహాబాద్ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ ఎన్. మిశ్రా, భారతీ దాసన్ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కుమార స్వామి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కబీర్, భువనేశ్వర్ యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ కె.నాగేశ్వరరావు, తిరుచ్చి యూనివర్సిటీ నుంచి ప్రొఫెసర్ ఉత్కల్ నగేష్ సందర్శించారు. ఈ సందర్భంగా పరిశోధకులతోనూ, విద్యార్థులతోనూ, చర్చించారు. కెపాసిటీ బిల్డింగ్ అకడమిక్ కో–ఆర్డినేషన్‌పై ప్రొఫెసర్ మిశ్రా ప్రసంగించారు. ప్రొఫెసర్ కబీర్ జి.ఐ.ఎస్. మ్యూటీ, డిసిప్లినరీ సెక్టార్లలో రిమోట్ సెన్సింగ్‌పై విద్యార్థులకు వివరించినట్లు విభాగపు హెడ్ ఆచార్య వజీర్ అహ్మద్ తెలిపారు.

# సాంప్రదాయ కళలకు సంపూర్ణ ప్రోత్సాహం

## మానసిక ప్రశాంతతకు సంగీతం దోహద పడుతుంది ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, జనవరి– ఫిబ్రవరి : సాంప్రదాయ కళలైన సంగీతం, నృత్య విభాగాలకు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ సంగీత విభాగం సమావేశ మందిరంలో సంగీతదర్శకులు, గాయకులు సాలూరి రాజేశ్వరరావు, ఘంటశాల వెంకటేశ్వర రావులపై నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానసిక ప్రశాంతకు సంగీతం ఎంతో దోహదపడుతుందన్నారు. సాలూరి రాజేశ్వర రావు, ఘంటశాల వెంకటేశ్వర రావులు తెలుగు సంగీత దిగ్గజాలుగా నిలుస్తారన్నారు. వీరు ఎంతో ఉన్నత సానానికి చేరుకోవడం వెనుక వారి కృషి, సాధనను తెలుసు కోవాలన్నారు. సంగీ తాన్ని తమ కెరియర్‌గా ఎంపిక చేసుకున్న యువతను అభినందిం చారు. కొన్ని దశాబ్ధాల క్రితం వరకు గ్రంథాల యం, సంగీతం, క్రీడలు ప్రతీ చిన్నారి జీవితంలో అంతర్భా గంగా ఉండేవని, విద్య లో పోటీ పెరిగి వీటికి ఇటీవల కాలంలో కొంత దూరం కావడం చూస్తున్నామన్నారు. తిరిగి వీటిని చిన్నారులకు చేరువ చేయడం ఎంతో అవసరమన్నారు. ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు మాట్లాడుతూ సినీరంగంలో ఎంతో పేరుప్రఖ్యాతులు సాధిం చిన సాలూరి, ఘంట శాల మన తెలుగు వారు కావడం గర్వకార ణమ న్నారు. చరిత్రలో చిర స్థాయిగా నిలచే వ్యక్తుల పై సదస్సును నిర్వహి స్తున్న విభాగ ఆచార్యు లను అభినందించారు. విభాగాది పతి ఆచార్య ఏ.అనూరాధ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి ఎదిగి అపూర్వ చిత్రాలకు సంగీతం, గాత్రం అందించిన మహనీయులను నేటి తరానికి తెలిపే విధంగా రెండు రోజుల సదస్సును నిర్వహిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఎం.ఆర్ సంగీత కళాశాల లెక్చరర్ బి.ఏ నారాయణ, విభాగ ఆచార్యులు సరస్వతి విద్యార్థి, విశ్రాంత ఆచార్యులు మండపాక శారద తదితరులు ప్రసంగించారు. అనంతరం బి.ఏ నారాయణను వర్సిటీ తరపున సత్కరిం చారు. కార్యక్రమంలో ఆచార్య పి.అర్జున్, ఎస్.హర నాథ్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.






# ఏయూ ఆచార్యులు పరిశోధన పత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డు

## ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్‌లో ప్రచురణ

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యుల పరిశోధన పత్రానికి బెస్ట్ రీసెర్చ్ పేపర్ అవార్డ్, నగదు పురస్కారం లభించాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ప్రచురించే ప్రతిష్టాత్మక జర్నల్‌లో విభాగ ఆచార్యులు జి.ఎం.జె రాజు, జి.వి.ఎస్ శర్మ, కె.వి రమేష్, సి.భాస్కర శర్మల పరిశోధన పత్రం ప్రచురితమైంది. ఈ పరిశోధన పత్రానికి మూడు విభాగాలలో కెమికల్ వీక్లీ అవార్డ్, ఐఐసిహెచ్‌ఈ ఎన్ఆర్‌సి అవార్డ్, కూలూర్ మెమోరియల్ అవార్డులు లభించాయి. ఈ మేరకు దీనికి సంబంధించిన ధృవపత్రాలు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ ఏయూ ఆచార్యులకు అందించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో ఆచార్యులను అభినందించారు. ప్రతిష్టాత్మక జర్నల్‌లో నాణ్యమైన పరిశోధన పత్రాలను ప్రచురించడం, అవార్డులు సాధించడం వర్సిటీకి గర్వకారణంగా నిలుస్తాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ జర్నల్స్‌లో పరిశోధన పత్రాలను ప్రచురించాలని సూచించారు.

# సీడీసీ డీన్‌గా ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి



ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్‌గా ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఆచార్య ఎన్.సత్యనారాయణ పదవీ కాలం ముగియడంతో నూతన డీన్‌గా ఆచార్య సత్యనారాయణ రెడ్డిని నియమించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణ రెడ్డి నియామక ఉత్తర్వులను స్వీకరించారు. కార్యక్రమంలో పూర్వ డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఎగ్జిబిషన్

## సందర్శించిన వైస్ ఛాన్సలర్లు



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఏయూ సౌజన్యంతో నిర్వహిస్తున్న దక్షిణ భారత విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశానికి హాజరైన వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు మంగళవారం రాత్రి ఏయు హైస్కూల్ మైదానంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్ ని సందర్శించారు. అండర్ వాటర్ టన్నెల్ ఫిష్ ఎక్వేరియం ఎగ్జిబిషన్ తిలకించి అమిత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి అద్భుతమైన టన్నెల్ అక్వేరియం విదేశాల్లో మాత్రమే చూడడం జరిగిందని, విశాఖలో ఆంధ్ర విశ్వవిద్యాలయం మైదానంలో దీని ఏర్పాటు చేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐయు కార్యదర్శి శ్రీమతి పంకజ్ మిట్టల్ ,ఉపాధ్యక్షుడు జి.డి శర్మ , వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొన్నారు.





# కంప్యూటర్ సైన్స్ బిఓఎస్ ఛైర్‌పర్సన్‌గా లలిత భాస్కరి



ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్‌గా విభాగ ఆచార్యులు డి. లలిత భాస్కరి నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను లలిత భాస్కరి స్వీకరించారు. అనంతరం ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత సమక్షంలో విభాగంలో బిఓఎస్ ఛైర్‌పర్సన్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు.

# భారతీయ సంగీతం విశిష్టమైనది

## రెక్టార్ ఆచార్య కె. సమత

ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : భారతీయ సంగీతం ఎంతో విశిష్టమైనది ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. శనివారం ఏయూ సంగీత విభాగం సమావేశ మందిరంలో సంగీతదర్శకులు, గాయకులు సాలూరి రాజేశ్వరరావు, ఘంటశాల వెంకటేశ్వర రావులపై నిర్వహిస్తున్న రెండు రోజుల సదస్సుముగింపు సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సదస్సులో పాల్గొన్న వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. తెలుగు సినీ రంగానికి వెలకట్టలేని సంపదగా ఘంటశాల, సాలూరి రాజేశ్వర రావు నిలుస్తారన్నారు. ఘంటశాల ఆలపించిన గేయాలు ప్రతీ తెలుగు కుటుంబానికి సుపరిచితమేనన్నారు.

ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహ రావు మాట్లాడుతూ సినీరంగంలో ఎంతో పేరుప్రఖ్యాతులు సాధించిన సాలూరి, ఘంటశాల ప్రతిష్టను నేటి తరానికి తెలిపే విధంగా సదస్సును నిర్వహించిన విభాగ ఆచార్యులను అభినందించారు.

విభాగాధిపతి ఆచార్య ఏ.అనూరాధ మాట్లాడుతూ ఏయూ అధికారులు అందిస్తున్న సహకారంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎం.ఆర్ సంగీత కళాశాల లెక్చరర్ బి.వి నారాయణ, విభాగ ఆచార్యులు సరస్వతి విద్యార్థి, విశ్రాంత ఆచార్యులు మండపాక శారద తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.




# కేశదానం చేసిన ఏయూ విద్యార్థులు

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : విశాఖపట్నం వింగ్స్ ఫర్ లైఫ్ ఫౌండేషన్, నేచురల్ సెలూన్‌తో కలిసి హెచ్‌సిజీ క్యాన్సర్ సెంటర్ నిర్వహించిన స్ట్రాండ్స్ ఆఫ్ హోప్ అండ్ కరేజ్ హెయిర్ డొనేషన్ డ్రైవ్‌లో ఏయూ కాలేజి ఆఫ్ ఫార్మా విద్యార్థులు కె.శ్రావణి కేశదానం చేశారు. అలాగే మిగతా విద్యార్థులు కూడా కేశ దానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థులను ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కృష్ణమంజరి పవార్‌పాల్గొన్నారు.




# రిపబ్లిక్‌డే పేరెడ్‌లో ఏయూ విద్యార్థుల ప్రతిభ




ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : జాతీయ సేవా పథకం అవార్డు గ్రహీతలు వలంటీర్లు 2023 జనవరి 26 రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మాకు అవకాశం రావడం ఒక అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య రామచంద్రరావు, ఏయూ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఎస్. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ స్ఫూర్తి.. నూతన విజ్ఞానం, ఆవిష్కరణలకు నాందిపలకాలి

**దక్షిణ భారత వీసీల ముగింపు సమావేశంలో యాప్సీ చైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి**

**ఏఐయూ, యాప్సీ, పలు వర్శిటీల వీసీలను సత్కరించిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

ఏయూ న్యూస్, జనవరి-ఫిబ్రవరి : దక్షిణ భారత వీసీల సమావేశం ద్వారా జరిగిన సమిష్ట చర్చలు, ఆలోచనల మార్పిడి నూతన విజ్ఞానానికి,




ఆవిష్కరణలకు నాంది పలకాలని ఏపీ హాయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ఆకాంక్షించారు. ఏయూ అకడమిక్ సెనేట్ హాల్‌లో జరిగిన దక్షిణ భారత విశ్వవిద్యాలయాల ఉపకులపతుల సమావేశం ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రెండు రోజుల ఈ సమావేశాలు ఎన్నో నూతన ఆలోచనలకు స్థానం కల్పించాయన్నారు. పలు విశ్వవిద్యాలయాల వీసీల ప్రసంగాలు భారత ఉన్నత విద్యా వ్యవస్థ, పరిశోధనలు, ఆవిష్కరణలో చోటు చేసుకోవాల్సిన మార్పులపై చేసిన ప్రసంగాలు వర్సిటీల బాధ్యతను, మార్పుల ఆవశ్యకతను చాటిచెప్పాయన్నారు. వీటిలో కొన్ని త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తామన్నారు. సమిష్టిగా పనిచేస్తూ ఉన్నత విద్యలో ఆశించిన మార్పులు, అభివృద్ధిని తీసురావడానికి కలసి సాగాలని దక్షిణ భారత వీసీలకు సూచించారు. రాష్ట్రంలో ఉన్నత విద్యకు దిక్సూచిగా ఆంధ్రవిశ్వవిద్యాలయం





నిలుస్తోందన్నారు. అన్ని రంగాలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి చేస్తున్న విధానం తనకు అమిత సంతోషాన్ని ఇస్తోందన్నారు. ఏయూ ప్రగతి ఇతర విశ్వవిద్యాలయాలకు నూతన శక్తిని అందిస్తుందన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ కార్యదర్శి డాక్టర్ పంకజ్ మిట్టల్ మాట్లాడుతూ ఏయూ సమావేశాన్ని సమర్ధవంతంగా నిర్వహించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏఐయూ ఉపాద్యక్షుడు ఆచార్య జి.డి శర్మ, డాక్టర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఉన్నత విద్య మండలి ఉపాద్యక్షుడు ఆచార్య కె.రామ మోహన రావు, రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య కె.రాంజీ, ఆచార్య బి.మోహన వెంకట రామ్, ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య ఏ.పల్లవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి యాప్సీ చైర్మన్ ఆచార్య హేమచంద్రా రెడ్డితో పాటు ఏఐయూ, పలువురు వీసీలను సత్కరించారు























Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422